ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో వివిధ తీర్పు సంఘాల పనితీరును మెరుగుపరచే 2026 ట్రిబ్యునల్స్ సంస్కరణల బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చే బిల్లును కూడా పార్లమెంట్ ఆమోదించింది.
2. విద్యార్థుల నిరసనపై చర్చ జరపకుండా ప్రతిపక్షాలు పారిపోతున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు.
3. భారతీయ బ్యాంక్ లు కృత్రిమ మేధస్సును సమగ్రంగా వినియోగించుకోవాల ని భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పిలుపునిచ్చారు.
4. చంద్రుడికి సంబంధించిన పరిశోధనా కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఇస్రోని ఆహ్వానించింది.

## RS - TRIBUNAL BILL

రాజ్యసభ కూడా ఆమోదించడంతో ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లు, 2026 పార్లమెంటు ఆమోదం పొందింది. లోకసభ ఈ బిల్లును ఇప్పటికే ఆమోదించింది. రెండో వాయిదా అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఎగువసభ సమావేశమైనప్పుడు, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. వివిధ ట్రిబ్యునల్స్‌కు చెందిన చైర్‌పర్సన్‌లు సభ్యుల అర్హతలు, సేవా నియామకాలలో పారదర్శకత, ఏకరూపత, స్వయంప్రతిపత్తిని సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు, ట్రిబ్యునల్స్ యొక్క నిర్వహణ

పనితీరును మెరుగుపరచడం ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. అలాగే ఒక జాతీయ ట్రిబ్యునల్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఈ చట్టం ప్రతిపాదిస్తోంది. సభ కార్యకలాపాలు పూర్తయిన తర్వాత రాజ్యసభ వాయిదా పడింది. అంతకుముందు, నీట్ విషయమై విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల ఆరోపణలతో సహా వివిధ అంశాలపై ఎగువసభలో నిరంతరం గందరగోళం నెలకొంది.

NSD

**KERALA (ALTERATION OF NAME) BILL**

కేరళ ( పేరు మార్పు) బిల్లు, 2026ను లోక్‌సభ ఆమోదించింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో కేరళ రాష్ట్ర పేరును కేరళమ్‌గా మార్చాలని ఈ బిల్లు కోరుతోంది. దీనికి సంబంధించి కేరళ శాసనసభ 2024 జూన్‌లో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అలాగే నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( సవరణ) బిల్లు, 2026ను కూడా లోక్‌సభ ఆమోదించింది. 1962 నాటి నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చట్టాన్ని మరింత సవరించడం ఈ బిల్లు లక్ష్యం. పలు అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య ఎలాంటి చర్చ లేకుండానే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందాయి. సభ కార్యకలాపాలు పూర్తయిన తర్వాత లోక్‌సభ వాయిదా పడింది.

NSD

KIRAN RIJUJU:

కేంద్ర పార్లమెంటరీ వ్యవసాయ శాఖ మంత్రి కిరెన్ రిజిజు కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలపై మండిపడుతూ, విద్యార్థుల నిరసనపై చర్చ నుండి అవి పారిపోతున్నాయని, ఈ అంశంపై సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. పార్లమెంటు ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇచ్చేందుకు హోంమంత్రి అమిత్ షా కూడా సిద్ధంగా ఉన్నారని, అయితే వారు సభ సజావుగా సాగనివ్వడం లేదని శ్రీ రిజిజు

తెలిపారు. మరోవైపు, హోంమంత్రి ఈ అంశంపై ప్రకటన చేయకుండా తప్పించుకుంటున్నారని కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.

బైట్ ... కిరణ్ రిజీజు, కేంద్ర మంత్రి

NSD

MEA:

అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని, అంతర్భాగమని, ఈ నిర్వివాద వాస్తవాన్ని ఏదీ మార్చలేదని భారత్ నేడు మరోసారి స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో ఈరోజు మీడియా సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, భారత్-చైనా సరిహద్దు ప్రాంతాలకు సంబంధించిన విషయాలలో, ఆ ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడుకోవడం న్యూఢిల్లీకి అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు సమన్వయం కోసం ఏర్పాటు చేసిన వర్కింగ్ మెకానిజమ్ ఇటీవల జరిగిన 36వ సమావేశంలో కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించినట్లు ప్రతినిధి తెలిపారు.

బైట్ ... రణధీర్ జైశ్వాల్, విదేశాంగ ప్రతినిధి

NSD

**RBI GOVERNOR:**

నూతన ఆవిష్కరణలు, జవాబుదారీతనం కస్టమర్ల నమ్మకంపై స్పష్టమైన దృష్టితో భారతీయ బ్యాంకులు కృత్రిమ మేధను ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) స్వీకరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ పిలుపునిచ్చారు. ముంబైలో జరిగిన 2026 ఎడిషన్ ఫిబ్యాక్ ( FIBAC) సదస్సును ఉద్దేశించి ఆర్‌బీఐ గవర్నర్ మాట్లాడుతూ, క్రెడిట్ డెలివరీ, కస్టమర్ సర్వీస్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, కార్పొరేట్ సామర్థ్యం మోసాల గుర్తింపును మెరుగుపరచడం ద్వారా ఏఐ భారతీయ బ్యాంకింగ్ రంగాన్ని మార్చివేయగలదని చెప్పారు. అదే సమయంలో, అపారదర్శక "బ్లాక్ బాక్స్" మోడల్స్, అల్గారిథమిక్ పక్షపాతం, టెక్నాలజీ ప్రొవైడర్ల కేంద్రీకరణ,

డేటా గోప్యత, సైబర్ ముప్పులు ఏఐ ఆధారిత నిర్ణయాలపై అతిగా ఆధారపడటం వంటి నష్టాల గురించి గవర్నర్ బ్యాంకులను హెచ్చరించారు.

NSD

**KHARIF CROP- AUG DATA:**

ఈ నెల 7 నాటికి ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం 967 లక్షల హెక్టార్లకు పైగా నమోదైనట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో వరి సాగు 344 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణర్ణంలో సాగు చేయగా, నూనెగింజల సాగు 180 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగైందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 5 లక్షల హెక్టార్లకు పైగా అధికమని పేర్కొంది. శ్రీఅన్న అనగా చిరుధాన్యాలు 168 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేసినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే పత్తి సాగు 106 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో జరిగిందని తెలిపింది. అదనంగా, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం 103 లక్షల హెక్టార్లకు పైగా నమోదైంది. చెరుకు 58 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో, జనపనార మెస్తా 6 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేసినట్లు మంత్రిత్వ శాఖ సమాచారం అందించింది.

NSD

**DDWS-PEYJAL SAMWAD:**

తాగునీరు పారిశుద్ధ్య శాఖ (DDWS) ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ల 'పేజల్ సంవాద్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆ శాఖ కార్యదర్శి అశోక్ కే.కే. మీనా, ప్రాథమిక సంస్థాగత యంత్రాంగంగా జిల్లా నీరు పారిశుద్ధ్య మిషన్ కీలక పాత్ర పోషిస్తుందని నొక్కిచెప్పారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, వాటి వివరాలను జేజేఎం ఐఎంఐఎస్ (JJM IMIS) పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లాలను కోరారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ దీర్ఘకాలిక నీటి

భద్రతను ప్రోత్సహించడానికి 'క్యాచ్ ది రెయిన్ - జల్ సంచయ్ జన్ భాగీదారి' ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని కూడా కార్యదర్శి జిల్లాలను ప్రోత్సహించారు.

NSD

**PM-INDEPENDENCE DAY:**

వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేస్తూ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఘనంగా, గర్వంగా జరుపుకోవాలని దేశ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను షేర్ చేస్తూ, దేశ స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమం విశేష స్పందనను పొందుతోంది. ఇది భారతదేశ జాతీయ గర్వాన్ని, ఐక్యతా స్ఫూర్తిని సమిష్టిగా జరుపుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ప్రేరేపిస్తోంది. సోషల్ మీడియాలో వీడియోను పంచుకుంటూ, వికసిత్ భారత్ నిర్మాణ ప్రతిజ్ఞతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను మరోసారి కోరారు. అలాగే హర్ ఘర్ తిరంగా అభియాన్ కింద ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన అన్నారు.

**SONG- HAR GHAR TIRANGA ANTHEM**

NSD

**PRESIDENT- SANGEET NATAK AKADEMI:**

గురువారం నాడు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో 2024, 2025 సంవత్సరాలకు గాను 115 మంది కళాకారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్‌లు పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవానికి కేంద్ర సంస్కృతి పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సంస్కృతి శాఖ సహాయ మంత్రి రావ్ ఇంద్రజిత్ సింగ్ హాజరవుతారు. ఎంపికైన ఫెలోలు విజేతలు దేశం మొత్తానికి ప్రాతినిధ్యం

వహిస్తున్నారని, భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారని సంస్కృతి మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా, ఈ ప్రముఖ కళాకారులు సంగీతం, నృత్యం, నాటకం, జానపద గిరిజన కళలు, తోలుబొమ్మలాట అనుబంధ రంగస్థల కళా రూపాల వంటి సమస్త ప్రదర్శన కళా ప్రక్రియలను కవర్ చేస్తున్నారు.

NSD

**REV INDIA US SPACE:**

ఆర్టెమిస్ ఒప్పందాల కింద రెండు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, నాసా తమ మూన్ బేస్ కార్యక్రమంలో చేరాల్సిందిగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)ను ఆహ్వానించింది. ఈ ఒప్పందాల ప్రకారం ఓపెన్ సైంటిఫిక్ డేటా షేరింగ్‌పై సహకారానికి సంబంధించి చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ అమెరికా అంగీకరించాయి. భారతదేశం-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ తొమ్మిదవ సమావేశం ఆగస్టు 5 6 తేదీలలో బెంగళూరులోని ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయంలో భారత్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

NSD

**BALOCHISTAN-INDEPENDENCE DAY:**

బలోచిస్తాన్ స్వాతంత్ర్యాన్ని అంతర్జాతీయ సమాజం గుర్తించాలని బలోచ్ నేత మీర్ యార్ బలోచ్ కోరారు పాకిస్థానీ పాలకులు సాగిస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ, బలోచిస్తాన్‌లోని ఆరు కోట్ల మంది ప్రజలు ప్రతి సంవత్సరం ఆగస్టు 11న తమ జాతీయ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారని అంతర్జాతీయ సమాజం ఆ రోజును గుర్తించాలని తెలిపారు.

NSD

The Parliament has passed the Tribunals Reforms Bill, 2026, with the Rajya Sabha approving it today. Lok Sabha has already passed the bill. When the

Upper House met at 2 PM after the second adjournment, Minister of State for Law and Justice Arjun Ram Meghwal moved the Bill. The bill aims to improve efficiency, ensure independence, transparency, and uniformity in the qualifications, appointment of service of Chairpersons and Members of various Tribunals, as well as the administration and functioning of the Tribunals. The legislation also proposes to establish a National Tribunals Commission. The Rajya Sabha was adjourned for the day after completing its business. Earlier in the day, the Upper House witnessed continous uproar over various issues including alleged police action during students' protests over the NEET matter.

**<><><>**

The Lok Sabha has passed the Kerala (Alteration of Name) Bill, 2026. The Bill seeks to change the name of the state of Kerala to Keralam in the First Schedule of the Constitution. A resolution in this regard was passed by the Kerala Legislative Assembly in June 2024. The Lok Sabha has also passed the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026. The bill aims to further amend the National Co-operative Development Corporation Act, 1962. Both the Bills were passed without discussion amid uproar by opposition over several issues. After completing the business, the Lok Sabha was adjourned for the day.

**<><><>**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju accused the Congress and Opposition parties of running away from a discussion on the students’ protest, saying that the government is ready for a detailed discussion on the issue. Speaking to reporters at Parliament premises, Mr. Rijiju said Home Minister Amit Shah was also ready to respond to the issues raised by the Opposition, but they are not allowing the House to function.Meanwhile, Congress MP Pawan Khera alleged that the Home Minister was avoiding making a statement on the matter.

**<><><>**

India today reiterated that Arunachal Pradesh is an inalienable and integral part of India and nothing can change this indisputable reality. Briefing media in New Delhi today, External Affairs Ministry spokesperson

Randhir Jaiswal said, in matters relating to the border areas between India and China, the maintenance of peace and tranquility in these areas is of utmost importance for New Delhi. The spokesperson said this was also reiterated at the recently held 36th Meeting of the Working Mechanism for Consultation and Coordination on India-China border affairs.

**[S/B- MEA ON INDO CHINA BORDER -37 SECS ]**

**<><><>**

**RBI GOVERNOR:**

Reserve Bank of India Governor has called on Indian banks to adopt Artificial Intelligence with a clear focus on innovation, accountability and customer trust. Addressing the 2026 edition of FIBAC in Mumbai, the RBI Governor said AI could transform Indian banking by improving credit delivery, customer service, financial inclusion, operational efficiency and fraud detection. At the same time, the Governor cautioned banks about risks including opaque “black box” models, algorithmic bias, concentration of technology providers, data privacy, cyber vulnerabilities and excessive dependence on AI-driven decisions.

**KHARIF CROP- AUG DATA:**

Ministry of Agriculture and Farmers Welfare has informed that the progress of area coverage under Kharif Crops has recorded more than 967 lakh hectare area as of 7th of this month. It added that the rice has been grown over more than 344 lakh hectare area, while Oilseeds was sown over more than 180 lakh hectare area, which is an increase of over 5 lakh hectare area compared to the corresponding year. According to the Ministry, Shri Anna cum Coarse cereals were cultivated in over 168 lakh hectare area. It added that more than 106 lakh hectare area was covered with Cotton. Additionally, the area cultivated with Pulses was recorded with area coverage of more than 103 lakh hectares. The Ministry informed that Sugarcane was grown on more than 58 lakh hectare areas, while Jute and Mesta cover more than 6 lakh hectare areas.

**DDWS-PEYJAL SAMWAD:**

The Department of Drinking Water and Sanitation (DDWS) today organised the District Collectors' Peyjal Samvad through video conferencing. Chairing the session, Secretary of the department Ashok K.K. Meena emphasized the pivotal role of District Water and Sanitation Mission as the primary institutional mechanism and urged districts to conduct regular monthly meetings and upload its proceedings on the JJM IMIS portal. The Secretary also encouraged districts to intensify the Catch the Rain - Jal Sanchay Jan Bhagidari campaign to promote rainwater harvesting, groundwater recharge and long-term water security.

**PM-INDEPENDENCE DAY:**

Prime Minister Narendra has urged countrymen to celebrate Independence Day with pride and grandeur, taking a pledge to build a Viksit Bharat. Sharing a video on a social media platform, Mr Modi encouraged every citizen to come together and pay tribute to the freedom fighters of the country. Further, the Prime Minister urged all to hoist the Tricolour at their homes under the Har Ghar Tiranga campaign. The ongoing Har Ghar Tiranga campaign is gaining significant momentum across the country ahead of the Independence Day celeberations, inspiring citizens from all walks of life to come together in a collective celebration of India's national pride and spirit of unity.

**[SONG- Har Ghar Tiranga Anthem -21 SECS ]**

Sharing a video on a social media platform, Prime Minister Narendra urged countrymen to celebrate Independence Day with pride and grandeur, taking a pledge to build a Viksit Bharat. He further, urged all to hoist the Tricolour at their homes under the Har Ghar Tiranga campaign.

**PRESIDENT- SANGEET NATAK AKADEMI:**

President Droupadi Murmu will confer the Sangeet Natak Akademi Fellowships and Awards for the years 2024 and 2025 to 115 artists on Thursday at Vigyan Bhawan, New Delhi. The award ceremony will be attended by Minister for Culture and Tourism, Gajendra Singh Shekhawat and Minister of State for Culture, Rao Inderjit Singh. The Culture Ministry said that the Fellows and Awardees so selected represent the nation as a

whole, and belong to different States and Union Territories of India. Besides, these eminent artists cover the entire gamut of the performing art forms expressed in the form of music, dance, drama, folk and tribal art, puppetry and allied theatre art forms, among others. The ministry noted that the Akademi Awards not only symbolize the highest standard of excellence and achievement, but also recognize sustained individual work and contribution. The honour of Akademi Fellow carries a purse money of three lakh rupees, while the Akademi Award carries a purse money of one lakh rupees, besides a Tamrapatra and Angavastram.

**REV INDIA US SPACE:**

NASA has invited Indian Space Research Organisation, ISRO to join its Moon Base programme, building on the two countries' partnership under the Artemis Accords. India and US have agreed to advance discussions for cooperation on open scientific data sharing under the Accords. The ninth meeting of the India-US Civil Space Joint Working Group was hosted by India on 5th and 6th August at the headquarters of the Indian Space Research Organization in Bengaluru.

**BALOCHISTAN-INDEPENDENCE DAY:**

Baloch leader Mir Yar Baloch urged the international community to recognise the independence of Balochistan and slammed Pakistan for its ongoing repression at the hands of the Pakistani establishment. In a social media post, he said, the six crore people of Balochistan celebrate their national independence day every year on the 11th of August. He said, today people of Balochistan have reached a stage where they do not merely celebrate their independence, but demand from the world that the independence of Balochistan be recognised legally, politically, diplomatically and morally.